

# శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వ శాంతి మహా యాగం

(శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, శ్రీ కంచి కామకోటి పీఠం, చిన్మయి సేవా ట్రస్ట్ ల ద్వారా నిర్వహణ)

18 నవంబర్ 2024 నుండి 1 జనవరి 2025 వరకు

శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, కరసేవకపురం

కార్పొరేట్ చిరునామా: #1-8-448, లక్ష్మి బిల్డింగ్, 5వ & 6వ అంతస్తులు, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ


కంచి కామకోటి పీఠాధీశ్వరులు, 70వ జగద్గురువులు పూజ్య శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు

# శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత
# శత సహస్ర చండీ విశ్వ శాంతి మహా యాగం

18 నవంబర్ 2024 నుండి 01 జనవరి 2025 వరకు

*"శ్లోకం": యో దేవః సవితాస్మాకం ధియో ధర్మాది గోచరాః|*
*ప్రేరయేత్తస్య యద్భర్గః తద్వరేణ్యముపాస్మహే||*

భగవంతుడు మానవాళిని ధర్మమార్గాన్ని అనుసరించేలా ప్రేరేపిస్తాడు. ప్రజలు ధర్మాన్ని పాటించినప్పుడు, మొత్తం విశ్వం ప్రయోజనం పొందుతుంది. ప్రాచీన కాలం నుండి భారతీయులు ధర్మాన్ని ఆచరిస్తూ, విశ్వానికి శ్రేయస్సుని కలిగిస్తున్నారు (లోకాః సమస్తాః సుఖినో భవన్తు). రాక్షస శక్తుల ప్రభావం వల్ల మానవత్వం తన దారిని కోల్పోయినప్పుడల్లా, ధర్మాన్ని అనుసరించడం కష్టమవుతుంది, ధర్మాన్ని పునరుద్ధరించడానికి మరియు నిలబెట్టడానికి భగవంతుడు అవతారమెత్తుతాడు. (యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్).

యావత్ ప్రపంచంలో కేవలం భారతదేశంలో మాత్రమే సనాతన ధర్మాన్ని ఆచరిస్తున్నారు, అందుకే భగవంతుడు ఈ పవిత్ర భూమిలో అవతరిస్తున్నాడు. ఈ కారణంగా ప్రపంచ వ్యాప్తంగా మేధావులు భారత దేశాన్ని విశ్వ గురువుగా గౌరవించదగిన దేశంగా గుర్తించారు.

మంచి మరియు చెడు శక్తులచే ప్రభావితమైనప్పుడు మానవులు దుష్ట శక్తుల వైపు ఎక్కువ మొగ్గు చూపడం సృష్టిలో సహజం. ఈ చెడును ప్రేరేపించే వారినే రాక్షసులు అని అంటారు.

త్రేతా యుగంలో, సర్వోన్నతుడైన దేవుడు రామునిగా అవతరించి, ధర్మాన్ని ఆచరించి, తన రాజ్యంలో ప్రజలలో రామరాజ్యాన్ని స్థాపించాడు. ద్వాపర యుగంలో, అతను కృష్ణుడిగా అవతరించాడు. ధర్మ బోధనల ద్వారా అధర్మ శక్తులను ఓడించాడు మరియు ధర్మాన్ని తిరిగి స్థాపించాడు.



ఈ కలియుగంలో, ధర్మం బలహీనంగా ఉంది మరియు దాని ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతోంది (ధర్మో రక్షతి రక్షితః) ధర్మాన్ని మనం రక్షిస్తే ఆ ధర్మం మనల్ని రక్షిస్తుంది. ధర్మ రక్షణ కోసం జరిగిన పోరటం ఫలితంగా, 500 సంవత్సరాల తర్వాత అయోధ్యలో ఏకీకృత ధర్మాన్ని ప్రతిబింబించే శ్రీ బాల రాముని పునఃస్థాపన ప్రపంచానికి శాంతిని కలిగిస్తోంది.

అంతర్గత, వైయుక్తిక మరియు బాహ్య ధర్మం యొక్క ప్రస్తుత క్షీణత కారణంగా అనేక విపత్తులు, విపరీత ధోరణులు, కలుషిత ఆహారాలు, అంతర్గత యుద్ధాలు మరియు ప్రకృతి వైపరీత్యాలు మనం చూస్తున్నాము. ఈ వైపరీత్యాల నుండి ప్రపంచాన్ని, మానవాళిని రక్షించడం కోసం కంచి కామాక్షి అమ్మ వారు, తన ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ సురేశ్ శాస్త్రి గారి ద్వారా శాంతిని నెలకొల్పేందుకు

మర్యాదా పురుషోత్తముడు భగవాన్ శ్రీరాముని జన్మస్థలమైన అయోధ్యా ధామంలో **(హిందువుల ఏడు మోక్షక్షేత్రాలలో మొదటిది)** రుద్రసహిత శత సహస్ర చండీయాగం నిర్వహించాలని ఆదేశించారు. "కలౌచండీవినాయకౌ" కలియుగంలో వినాయక మరియు చండీ ఆరాధన శక్తివంతమైనదని పేర్కొన్నట్లు మన పురాణ గ్రంధాలు ధృవీకరిస్తున్నాయి.

అయోధ్య రాముని సన్నిధిలో, "శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వ శాంతి మహాయాగం" నిర్వహించడం వలన విశ్వశాంతి, విశ్వ శ్రేయస్సు మరియు ప్రజలలో ధర్మం ప్రేరేపింపబడుతుంది.

ప్రాచీన కాలం నుండి అయోధ్య, కాశీ, కంచి వంటి పుణ్యక్షేత్రాలు ఆధ్యాత్మిక జ్ఞానకేంద్రాలుగా విలసిల్లుతూ కాలానికి మించిన బంధాన్ని పంచుకుంటున్నాయని ఉపనిషత్తులు మరియు పురాణాలలో ప్రస్తావించబడింది. లలితోపాఖ్యానం లోని 39వ, 40వ అధ్యాయాలలో కంచి మరియు అయోధ్యల మధ్య సంబంధం ప్రస్తావించబడింది. సంతానం లేని దశరథుడికి, అమ్మ వారు కలలో ప్రత్యక్షమై, కామాక్షి దేవిని దర్శించుకోవడానికి కంచిని సందర్శించమని సలహా ఇచ్చారు. త్రేతాయుగంలో కామాక్షి దేవి అనుగ్రహం కోసం దశరథ మహారాజు అయోధ్య నుండి కంచికి 2000 కి.మీ ప్రయాణించాడు. అతను అయోధ్యలో "పుత్ర కామేష్టి యాగం" చేసాడు, తరువాత భగవాన్ రామునితో సహా నలుగురు భవ్యమైన కుమారులతో ఆశీర్వదించబడ్డాడు. మార్కండేయ పురాణం లో పేర్కొన్నట్లుగా, కామాక్షి అమ్మ వారు ఇక్ష్వాకు వంశానికి కుల దేవత.

కంచి మరియు అయోధ్యల మధ్య బంధం బ్రహ్మాండపురాణంలో కూడా ప్రస్తావించబడింది. పంచభూత స్థలాలలో, కంచి మరియు అయోధ్యలు పృథ్వీక్షేత్రాలుగా పేర్కొనబడ్డాయి.

కంచి మరియు అయోధ్య మధ్య సంబంధం భగవాన్ శివుని 'పంచ భూత స్థలం' (ప్రకృతి అంశాలకు అంకితం చేసిన దేవాలయాలు) లో ప్రస్తావించబడింది, ఇక్కడ కంచి మరియు అయోధ్య ప్రాంతాలను పృథ్వీక్షేత్రాలుగా సూచిస్తారు. అయోధ్య, మధుర, మాయ (మాయాపురి లేదా హరిద్వార్), కాశీ (వారణాసి), కాంచీ (కాంచీపురం), అవంతిక (ఉజ్జయిని) మరియు ద్వారావతితో (ద్వారక) లతో సహా మోక్షం పొందే మార్గాలైన ఏడు కేంద్రాలలో ఈ రెండు నగరాలు కూడా ఉన్నాయి. తన పరిపాలనలో "రామరాజ్యం" స్థాపించిన రాముడు జన్మించిన ప్రదేశంలో ఈ **యజ్ఞం నిర్వహించబడుతోంది**. సంపూర్ణ సామరస్యం, న్యాయం, ధర్మం మరియు శ్రేయస్సును కలిగి ఉంటుంది, రామరాజ్యంలో ప్రజలు శాంతి మరియు ఆనందంతో జీవించారు, దీనిని ఆధునిక కాలంలో "అంత్యోదయ" (అతిపేదల అభ్యున్నతి) అని పిలుస్తారు.

రుద్ర సహిత చండీ యాగం హిందూ ధర్మం లో ఒక ప్రముఖమైన మరియు శక్తివంతమైన యాగం, మానవజాతి సమగ్ర ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. ఈ యాగం చేయడం ద్వారా, చండీ అమ్మవారు మరియు పరమేశ్వరుడి యొక్క దివ్య శక్తులను ఆవాహన చేసి లోకకల్యాణంతో పాటు మన నిత్య జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను మరియు అడ్డంకులను అధిగమించవచ్చు అని శాస్త్రాలు చెపుతున్నాయి.

**ఈ యాగం చేయడం ద్వారా, ప్రతి ఒక్కరూ ఈ క్రింది లాభాలు పొందవచ్చు:**

- మీరు తలపెట్టిన కార్యాలలో విజయం మరియు అభివృద్ధిని పొందవచ్చు.
- గ్రహ దోషాలను (ప్రతికూల శక్తులు) మరియు అడ్డంకులను అధిగమించవచ్చు.
- అనారోగ్య సమస్యలను తగ్గిస్తుంది మరియు తీవ్రమైన వ్యాధులను నయం చేస్తుంది.
- చెడు దృష్టి, శాపాలు మరియు ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షిస్తుంది.
- ఐక్యత, ప్రేమ మరియు ఆధ్యాత్మిక వృద్ధిని పెంపొందింపచేస్తుంది.
- కరోనా వంటి వైరసుల బారినుంచి రక్షిస్తుంది.
- సకల శాంతులను, అష్టైశ్వర్యాలను కలిగిస్తుంది.


శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, శ్రీ కంచి కామ కోటి పీఠం మరియు చిన్మయి సేవా ట్రస్ట్, సంయుక్తంగా కామాక్షి అమ్మవారి ఆదేశం మేరకు "**శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వ శాంతి మహా యాగం**" అయోధ్య ధామ్‌లో (సనాతన ధర్మానికి ఆధ్యాత్మిక రాజధాని) నిర్వహించబడుతోంది. దీనిలో భారతదేశం నలుమూలల నుండి ప్రఖ్యాత ధర్మాచార్యులు, పీఠాధిపతులు మరియు మహాపండితులు పాల్గొనబోతున్నారు. ఉత్తర, దక్షిణ భారత్ల మధ్య సంపూర్ణ సమన్వయం, సామరస్యం మరియు శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో జరిగే ప్రత్యేకమైన మరియు ప్రతిష్ఠాత్మకమైన ప్రయత్నం. ప్రపంచ శాంతి, మత సామరస్యం, పర్యావరణ శ్రేయస్సు, మానవ శ్రేయస్సు, సామాజిక మరియు నైతిక శ్రేయస్సు, స్వావలంబన భారత్, సమృద్ధ భారత్ మరియు వికసిత్ భారత్ తో సహా వివిధ అంశాలపై దృష్టి సారించిన ఈ కార్యక్రమం మొట్టమొదటి సారిగా జరుగుతోంది.

ఈ పవిత్రమైన హోమంలో మాతా చండీ (దుర్గాదేవి అవతారం), భగవాన్ రుద్ర (శివుడి రూపం), మరియు ఇతర దేవతల దివ్య శక్తిని ఆవాహన చేయడం జరుగుతుంది. ఈ యాగం జీవితంలో మనం ఎదుర్కునే వివిధ సవాళ్ళకు సమర్థవంతమైన పరిష్కారాన్ని అందించడమే కాకుండా, అన్నివిధాలా కాపాడేందుకు, దుష్ట శక్తుల నుంచి రక్షణ పొందేందుకు దీవెనలను కోరుతూ చేస్తారు.









వినాయకుడు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, చండీ మరియు నవగ్రహాలతో సహా మొత్తం 33 కోట్ల దేవీ దేవతలను కలిగి ఉన్న సకల దేవతా స్వరూప యజ్ఞం. 45 రోజుల పాటు నిరంతరాయంగా ప్రపంచంలోనే తొలిసారిగా లక్ష చండీయాగం నిర్వహించడం జరుగుతోంది. అద్వితీయమైన ఈ మహాయజ్ఞం ఆచార్య **"మంత్ర ద్రష్ట, పంచ కోటి గాయత్రీ జప సత్ర యాగ కర్త, సమదర్శన సుతపస్వి, నిగమాగమాభిజ్ఞ, ఆగమ ద్యుమణి, త్రయీ విద్యా భూషణ,** బ్రహ్మర్షి యనమండ్ర వేణు గోపాల శాస్త్రి గారి మార్గదర్శకత్వంలో మరియు పర్యవేక్షణలో (వీరిని శ్రియానందనాథ గురువర్యులు అని కూడా అంటారు) అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతుంది. భారతదేశం నలుమూలల నుండి 1200 మందికి పైగా వేద పండితులతో కూడిన బృందం మరియు ఈ కర్మ యొక్క ప్రధాన ఆచార్యులు అపారమైన జ్ఞానం మరియు తేజస్సును కలిగి ఉన్నటువంటి గౌరవనీయులైన "**సంగీత సాహిత్య వేద ప్రవీణ**", "**శ్రుతివాగ్గేయ కళానిధి**", "**నీలకంఠానందనాథ**" యనమండ్ర శ్రీనివాస శర్మ గారు, "**ఆగమాభిజ్ఞ**", "**ధనంజయ**", "**విమలానందనాథ**", శ్రీ యనమండ్ర సుబ్రహ్మణ్య శర్మ గారు– (శ్రీ యనమండ్ర వేణు గోపాల శాస్త్రి గారి కుమారులు) వారికి తోడుగా భారతీయ సనాతన ధర్మ క్షేమం, మన దేశం క్షేమం మరియు లోకక్షేమం కాక్షించే కాంచీపురం శ్రీ కామాక్షి దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేశ్ శాస్త్రిగారు ఉన్నారు.

**ఈ మహా విశ్వశాంతి మహాయాగం**

**తేదీ 18 నవంబర్, 2024 (సోమవారం) అంకురార్పణతో ప్రారంభమై**
**తేదీ 01 జనవరి, 2025 (బుధవారం) మహా పూర్ణాహుతి వరకు** 45 రోజుల పాటు నిరంతరాయంగా నిర్వహించబడే అద్భుతమైన మరియు పవిత్రమైన కార్యక్రమం.


కలియుగంలో మొట్ట మొదటిసారిగా నిర్వహింపబడుతున్న ఈ మహాయాగం "శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వ శాంతి మహాయాగం" అని పిలువబడే అసమానమైన మరియు అసాధారణమైన ఆచారం. ఇది చరిత్రలో ఇంతకు ముందెన్నడూ కనీ, వినీ ఎరుగని మహాయాగం.

ఈ యాగం **శివుడు**(రుద్ర), **పరాశక్తి**(చండి) మరియు **మహావిష్ణువు** మూడు మహాశక్తుల ఏకత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది వారి దివ్య సంగమానికి ప్రతీకగా "శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శతసహస్ర చండీ విశ్వ శాంతి మహాయాగం" గా నిర్వహించబడుతోంది. ఈ యాగంలో భాగంగా, చతుర్వేద పారాయణం, హవనములు, గణపతి, సుదర్శన, నారసింహ, చండీ, వనదుర్గా మహా విద్యలు మరియు అనేక ఇతర అనుష్ఠానములు, సూర్య నమస్కారములు, సహస్ర లింగార్చనలు, నవగ్రహ మంత్ర అనుష్ఠానములు, సుబ్రహ్మణ్య స్వామి అనుష్ఠానములు, శ్రీమద్ రామాయణము, దేవీ భాగవత పారాయణములు మరియు దశకోటి చండీ నవార్ణముల మంత్ర అనుష్ఠానములతోసహా శ్రీ సీతారామ శాంతి కల్యాణము మొదలగు వివిధ పుణ్యకార్యాలు నిర్వహిస్తారు.

**ఈ క్రింద యాగాలు నిర్వహిస్తారు:**

- గణపతి యాగం
- సుదర్శన యాగం
- మహాలక్ష్మి యాగం
- నృసింహ యాగం
- ధన్వంతరి యాగం
- మృత్యుంజయ యాగం
- సుబ్రహ్మణ్య యాగం
- నవగ్రహ యాగం
- వనదుర్గా యాగం
- సూర్య యాగం
- దశ మహావిద్యా యాగం
- కార్తవీర్యార్జున యాగం
- పుత్ర కామేష్టి యాగం
- మహా సరస్వతి యాగం
- శ్రీమద్రామాయణ పారాయణం

## ఈ యాగం లక్ష్యాలు :




అయోధ్యలో జరుగబోయే ఆధ్యాత్మిక నేతల మరియు పండితుల సమాగమం దేశంలో నిస్సందేహంగా శక్తివంతమైన, స్ఫూర్తిదాయకమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది, ఇది అందరికీ శ్రేయోభివృద్ధిని అందించే సానుకూల శక్తులు మరియు ఆశీర్వాదాలను ప్రసరిస్తుంది. మర్యాదా పురుషోత్తముడు భగవాన్ శ్రీ రాముని జన్మస్థలమైన అయోధ్యా ధామం ఈ కార్యక్రమానికి మరింత శోభను కలిగిస్తుంది. మన పవిత్ర భూమి యొక్క ఆధ్యాత్మిక ప్రకంపనలు ఈ సమూహం యొక్క సంకల్పాలను నిస్సందేహంగా నెరవేరుస్తాయి.

ఈ యాగంలో పాల్గొనడం జీవితంలో ఒక అరుదైన మరియు శుభప్రదమైన అవకాశం. భక్తులందరూ ధనము, యాగ ద్రవ్యము లేదా ఇతర సమర్పణల రూపంలో సహకరించాలని మరియు నిత్యాన్నదానం కొరకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాము. అలా చేయడం ద్వారా భగవాన్ శ్రీరాముని అనుగ్రహానికి పాత్రులు అవుతారు.

మొత్తం యాగ ప్రక్రియలో, రోజువారీ దినచర్య రెండు భాగాలుగా విభజించబడింది.

ఉదయం పురుష స్వరూప యాగం శ్రీ బ్రహ్మ, శ్రీ మహా విష్ణువు మరియు శ్రీ మహాశివుని దేవతల ఆధారంగా ఉంటుంది.
ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు జరుగుతాయి.

సాయంత్రం స్త్రీ స్వరూప యాగం అన్ని రకాల అమ్మవారి శక్తి స్వరూపం కార్యక్రమాలను కలిగి ఉంటుంది.
సాయంత్రం 4:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు జరుగుతాయి.

**రాత్రి 9:00 గంటలకు** నీరాజనం, మంత్ర పుష్పం, పూర్ణాహుతి మరియు తీర్థప్రసాద వితరణతో రోజు ముగుస్తుంది.

యాగం జరుగుతున్నప్పుడు సమాంతరంగా ఋత్విక్కులచే మూల మంత్ర జపం ఉంటుంది, అంతేకాకుండా ఈ క్రింది ప్రాంతాలలో ప్రముఖ వేద పండితులచే పారాయణం కూడా జరుపబడును.

| | | | |
|---|---|---|---|
| చతుర్వేద పారాయణం (వేదాల యొక్క అన్ని రూపాలు) | దివ్య ప్రబంధాల పారాయణం | శ్రీ రామాయణ పారాయణం | శ్రీమద్భాగవత పారాయణం |
| శ్రీ మహాభారత పారాయణం | శ్రీ సుందరాకాండ పారాయణం | ఉపనిషత్ పారాయణం | శ్రీ శాక్తేయ పారాయణం |
| | శ్రీ మహా విష్ణు సహస్రనామ పారాయణం | శ్రీ లలితా సహస్రనామ పారాయణం | |

మరియు ఇతర ముఖ్యమైన పారాయణాలు ఉదయం మరియు సాయంత్రం సభల్లో యాగ ప్రక్రియలో భాగంగా జరుగుతాయి.

చివరి రోజున **మహా పూర్ణాహుతి** ఉంటుంది. శుద్ధ జలం అయోధ్య భగవాన్ శ్రీరాముని వద్దకు తీసుకువెళతారు మరియు ఈ పవిత్ర జలంతో భగవాన్‌కు అవభృత స్నానం ఉంటుంది. (45 రోజుల మహాయజ్ఞంలో ఉత్పత్తి చేయబడిన శక్తి మొత్తం భగవాన్ శ్రీరామునికి సమర్పణ చేయబడుతుంది).

పరమాత్మ అనంతమైన కాంతి, అదే ఆత్మజ్యోతి (ఆత్మ యొక్క కాంతి) మరియు గొప్ప శక్తి. ఈ కాంతి లెక్కలేనన్ని మిలియన్ల విశ్వాలలో వ్యాపిస్తుంది. "శివ" అనే పదం "వశి" అనే వేద అక్షరాలను తిప్పి వ్రాయడం ద్వారా ఉద్భవించింది. ఈ అనంతమైన కాంతి శివుడు, దాని శక్తి పరాశక్తి, దాని విస్తీర్ణం మహావిష్ణువు. ఇది నిగమ మరియు ఆగమ వేదాల సారాంశం, ఇది ఈ మూడు దైవిక శక్తుల మధ్య విడదీయరాని సంబంధాన్ని సూచిస్తుంది.

- దివ్య రుద్రయాగం పరమేశ్వరుడైన శివుని అనంతమైన కాంతికి అంకితం చేయబడుతుంది.
- శత సహస్ర చండీ యాగం పరాశక్తి యొక్క అనంతమైన కాంతికి అంకితం చేయబడుతుంది.

- మహా నారాయణ యాగం లెక్కలేనన్ని విశ్వాలలో వ్యాపించే అనంతమైన కాంతికి అంటే మహావిష్ణువుకి అంకితం చేయబడుతుంది.

**పంచరత్న ఘోష్టి:** ఆఖరి రోజు మర్యాద పురుషోత్తమ భగవాన్ శ్రీరాముని దివ్య క్షేత్రంలో మన దేశంలోని పండితుల చేత పంచరత్న ఘోష్టి గానం నిర్వహించబడును.

**వాగ్గేయకారులు సంగీత ఉపాసన:** సద్గురు త్యాగరాజు, శ్రీ రామదాసు, శ్రీ తులసీదాసు, శ్రీ కబీర్‌దాసు, శ్రీ దీక్షితార్, శ్రీ శ్యామ శాస్త్రి, శ్రీ అన్నమాచార్య, శ్రీ జయదేవ్, సంత్ సూరదాస్ మొదలైన వారి స్వరకల్పన ద్వారా మన దేశంలోని ప్రఖ్యాత కర్ణాటక మరియు హిందూస్థానీ సంగీత విద్వాంసులు ఈ 45 రోజులలో పాల్గొంటారు.

యాగం యొక్క మొత్తం 45–రోజుల వ్యవధిలో, ప్రత్యేకంగా నిర్మించిన వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి: అవి

- భజనలు (భక్తి పాటలు)
- నామ సంకీర్తనం
- ప్రసిద్ధ సంగీత, నృత్య కళాకారుల ప్రదర్శనలు.

ఈ కార్యక్రమాలు ఈ వేదికపై ప్రత్యేకంగా నిర్వహించబడతాయి, సంగీతం మరియు ఆధ్యాత్మిక వ్యక్తీకరణల ద్వారా భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించడానికి అంకితం చేయబడుతుంది.

శ్రీరాముడు, భగవాన్ శివుడు మరియు చండీ దేవతల స్తోత్రాలతో ప్రతిధ్వనించే ఈ ఆధ్యాత్మిక వేడుకలలో చేర్చబడిన ఈ అసాధారణ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాము. వారి ఆశీస్సులు రాబోయే తరాలకు అన్ని కుటుంబాలకు ఆరోగ్యం, శాంతి మరియు శ్రేయస్సును తీసుకురావాలని కోరుకుంటున్నాము.

అన్ని జీవులకు శాంతి, సామరస్యం మరియు శ్రేయస్సును కోరుకుంటున్నాము. ఈ పవిత్రమైన మహాయాగం ప్రేమ, కరుణ మరియు అవగాహన ప్రబలంగా ఉన్న ప్రపంచానికి మనల్ని చేరువ చేస్తుంది. భగవాన్ శ్రీరాముడు, భగవాన్ శివుడు మరియు చండీ దేవత యొక్క దివ్య శక్తులు మనందరికీ మార్గనిర్దేశం చేసి ఆశీర్వదించుగాక.


భారతదేశం నలుమూలల నుండి భక్తులు శ్రీరామలాలా యొక్క దర్శనంలో పాల్గొనవలసిందిగా అభ్యర్థిస్తున్నాము.

స్థానం: **శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, కరసేవకపురం, అయోధ్య.**

మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి:

**సత్యమూర్తి – 81426 66666**

**సివి రామన్ – 89773 84767**









# ధన్యవాదాలు

## శ్రీ మహా నారాయణ దివ్య రుద్ర సహిత శత సహస్ర చండీ విశ్వ శాంతి మహా యాగం

(శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, శ్రీ కంచి కామకోటి పీఠం, చిన్మయి సేవా ట్రస్ట్ ల ద్వారా నిర్వహణ)

18 నవంబర్ 2024 నుండి 01 జనవరి 2025 వరకు

శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, కరసేవకపురం

కార్పొరేట్ చిరునామా: #1-8-448, లక్ష్మి బిల్డింగ్, 5వ & 6వ అంతస్తులు, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ